## మోహన్‌సాయిని ప్రతివిద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలి

**– ఎండీఆర్ విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి**



**హుజూర్‌నగర్,సెప్టెంబర్1,మనంన్యూస్:** పట్టణంలోని ఎండీఆర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆకుల మోహన్‌సాయి అనలాగ్ అస్ట్రోనాట్‌లో శిక్షణ పొంది ఇటీవల విజయవంతమైన చంద్రయాన్-3 టీంలో మనప్రాంత వాడిగా ఉండడం ఎంతో గరవంగా ఉందని మోహన్‌సాయిని ప్రతివిద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఎండీఆర్ విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎండీఆర్ ఉన్నత పాఠశాలలో మోహన్‌సాయికి అభినందన సభ ఏర్పాటు చేసి ఆయనను ఘనంగా శాలువ, షీల్డ్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా మేరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ.... విద్యాసంస్థలు స్థాపించి 40సంవత్సరాల కాలంలో ఎంతోమంది విద్యార్థులను వివిధ స్థాయిలలో తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, మోహన్‌సాయి తల్లిదండ్రులు నాగజ్యోతి, శ్రీనివాస్, రామకృష్ణ, ఆకుల రాము, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 2 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 6


## జిల్లా కాంగ్రెస్‌లో టికెట్ల కోసం..
# దరఖాస్తుల వెల్లువ




- పోటా పోటీగా దరఖాస్తులు సమర్పించిన కాంగ్రెస్ నాయకులు
- మిర్యాలగూడ నుండి అధికంగా 20 మంది నామినేషన్లు దాఖలు
- సాగర్లో అత్యలపంగా 20 మంది నామినేషన్ దాఖలు
- స్క్రీనింగ్ కమిటీ పరిశీలనకు దరఖాస్తుదారుల పేర్లు

**నల్గొండ– ఆగస్టు 31( మనం ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ అలా కాకుండా అభ్యర్థులందరూ కూడా పోటి చేయడానికి ఆసక్తి ఉంటే హైదరాబాద్లోని గాంధీభవన్ వచ్చి దరఖాస్తులు సమర్పించాలని కోరింది. ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు హైదరాబాదులోని గాంధీభవములో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులందరూ రాష్ట్రవ్యాప్తంగా వచ్చి తమ దరఖాస్తులను సమర్పించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వచ్చి తమ దరఖాస్తులను సమర్పించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే తమ దరఖాస్తు ఫారం తో పాటు 25 వేల రూపాయలు డిడి రూపంలో చెల్లించాలని, ఇతరులయితే తమ దరఖాస్తు ఫారం తో పాటు 50 వేల రూపాయల చెల్లించాలని నిబంధనలు పెట్టింది . దీంతో జిల్లాలో ఉన్న ఆరు నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యేకి పోటీ చేయాలని ఆసక్తి చూపే వారందరూ కూడా తమ దరఖాస్తులను సమర్పించారు.

**– మిర్యాలగూడ 20 మంది, సాగర్ కు ఇద్దరు మాత్రమే దరఖాస్తులు**

నల్గొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉన్నాయి అందులో నల్గొండ,మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ, నకిరేకల్,మునుగోడు నియోజకవర్గాలు ఉన్నాయి . ఈ ఆరు నియోజకవర్గాల్లో దేవరకొండ స్థానం ఎస్టి రిజర్వు, నకిరేకల్ నియోజకవర్గం ఎస్సీ, మిగతా నాలుగు స్థానాలు జనరల్ కేటగిరిలో ఉన్నాయి. ఇందులో వి ం ర్యా ల గ ూ డ ని యె ూ జ క వ ర్గ ం న కు అత్యధిక 2%శీ% దరఖాస్తులను గాంధీభవంలో సమర్పించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి అత్యల్పంగా మాజీ మంత్రి కుదురు జానారెడ్డి కుమారులు కుందూరు రఘువీర్ రెడ్డి కుందూరు జైవీర్ రెడ్డి లు తమ దరఖాస్తులను సమర్పిం చారు. నల్గొండ నియోజకవర్గనికి ఏడుగురు, నకిరేకల్ నియోజకవర్గానికి 18 మంది, మునుగోడు నియోజకవర్గం నుండి నలుగురు, దేవరకొండ నియోజకవర్గానికి పదిమంది తమ దరఖాస్తులను సమర్పించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఇద్దరు ముగ్గురిని పిసిసి ఎంపిక చేసి స్క్రీనింగ్ కమిటీకి పంపనుంది. స్క్రీన్ కమిటీ వారు పిసిసి ఎంపిక చేసిన అభ్యర్థుల్లో ఒకరిని ఎంపిక చేసి ఏఐసీసీ కీ పంపనున్నారు. ఏఐసీసీ ఆమోదించిన తర్వాత ఆ లిస్టు మళ్ళీ పీసీసీకి పంపిన తర్వాత వారు అభ్యర్థుల్ని ప్రకటించ ను న్నారు . దీంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి దరఖాస్తులు చేసుకున్న ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొని ఉన్నది.

**నల్గొండ జిల్లా నుండి61 మంది ఆశావాహుల దరఖాస్తులు**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ నుండి నల్గొండ జిల్లాలో 61 మంది ఆశావహులు దరఖాస్తులు చేసుకున్నారు . నల్గొండ నియోజకవర్గం నుండి ఏడుగురు ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు... వారిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తండు సైదులు గౌడ్, డాక్టర్ చెరుకు సుధాకర్, డాక్టర్ ఆంజనేయులు, వనమాల రమేష్ నేత,నూనె కోటి, దుబ్బాక నరసింహ రెడ్డి ఉన్నారు. నకిరేకల్ నియోజకవర్గం నుండి మొత్తం 18 మంది ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి దరఖాస్తులు చేసుకున్నారు. అందులో కొండేటి మల్లయ్య, ధైద రవీందర్, నలగాటి ప్రసన్న రాజ్, అరుణ్ కుమార్,దైవ స్వప్న, పోకల దేవదాస్, వంగూరి లక్ష్మయ్య, నగరికంటి వెంకటేశ్వర్లు, వేదాస్ వెంకయ్య, శ్రీధర్,యాదగిరి, దోసపాటి విజయ కిషోర్, శేఖర్, వెంకటేష్,శివ రాజీవ్ మేడి, రవిచంద్ర,డి జంగయ్య, నేత గాని కృష్ణయ్య లు చేసుకున్నారు. మునుగోడు నియోజకవర్గం నుండి పాల్వాయి స్రవంతి, చలమల కృష్ణారెడ్డి,పున్న కైలాస్, బి. రామలింగ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి కుమారులు కుందూరు రఘువీర్ రెడ్డి కుందూరు జైవీర్ రెడ్డిలు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి దరఖాస్తులు చేసుకున్నారు. దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ నుండి పదిమంది దరఖాస్తులు చేసుకున్నారు. అందులో నేనావత్ బాలు నాయక్, నేనావత్ కిషన్ నాయక్, రమేష్ నాయక్, ప్రవళిక నాయక్,జగన్నాథ నాయక్, శ్రీరాముల జ్ఞానేశ్వర్,ప్రవీణ్ నాయక్,కేతావత్ బిలియా నాయక్,రేఖ నాయక్, రవి నాయక్ లు దరఖాస్తులు చేసుకున్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి 20 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అందులో కుందూరు రఘువీర్ రెడ్డి, రామలింగయ్య యాదవ్, ముదిరెడ్డి నర్సిరెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డి,అలువిల్లి అమరేందర్ రెడ్డి, చిరుమర్రి కృష్ణారెడ్డి, గోపగాని మాధవి, జై వెంకట నరసయ్య, సిహెచ్ బాలకృష్ణ, నరేందర్ గౌడ్, కే నాగు నాయక్ కే శంకర్ నాయక్, నాగేంద్ర ప్రసాద్,ముత్తినేని వీరయ్య, వెంకటసత్యనారా యణ, నూకుల వేణుగోపాల్ రెడ్డి పుట్టాల కృష్ణయ్య, అర్జున్,బెజం సైదులు,ఎండీ జానీ పాషా లు దరఖాస్తులు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న ఆశావాలు తమకు తోచిన దారిలో పీసీసీ వద్ద ఏఐసీసీ వద్ద జోరుగా పైరవీలు చేయించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబం నుండి ఇద్దరికి టికెట్ ఇవ్వొద్దనే నిబంధన ఎప్పటినుండ ఉన్నది. మాజీ మంత్రి జానారెడ్డి కుమారులు కుందూరు రఘువీర్ రెడ్డి మిర్యాలగూడ నుండి, కుందూరు జయవీర్ రెడ్డీ నాగార్జునసాగర్ నుండి దరఖాస్తులు సమర్పించారు. ఈ నెలలోనే అభ్యర్థులను ప్రకటిస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతూ వస్తుంది అదే నిజమైతే కొన్ని రోజులు మనం వేచి చూడాల్సిన అవసరం ఉన్నది.

## సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు..

**– జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**భువనగిరి, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** 18 సంవత్సరాలు నిండిన వారు, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయేవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిని వినియోగించుకొని ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి. వినయ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని ఓటర్లు స్థానిక బూత్ స్థాయి అధికారి వద్ద ఉన్న ఓటరు జాబితాలో పేరు చెక్ చేసుకోవాలని, అలాగే ఓటర్ స్ ఈసిఐ గవర్నమెంట్ ఇన్ వెబ్ సైట్, ఓటర్స్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరి చూసుకొని, పేరు లేని పక్షంలో ఫారం 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు వివరాలలో సవరణలు అవసరమైతే ఫారం 8 నింపి సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా బూత్ లెవల్ అధికారులు ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితా, అలాగే కొత్తగా నమోదైన పేర్లను చదివి వినిపించాలని ఆదేశించారు. ఏ ఈ ఆర్ వోలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారు, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయేవారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన ప్రకటనలో కోరారు.



# ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందిస్తున్న బిఆర్ఎస్

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 01 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరును అందిస్తుందని, మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుందని రాజ్యసభసభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన యాదవుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడారు. వందల కోట్లు ఇచ్చిన ఇవ్వని రాజ్యసభ సభ్యుడి పదవిని ఒక చాయి ఖర్చులేకుండా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహాకారంతో యాదవబిడ్డనైన తనకు ఇచ్చారనితెలిపారు. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ఏ ప్రభుత్వం గుర్తించని యాదవులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గుర్తించి ఎన్నో విధాలుగా వారి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. మంత్రి సారథ్యంలోనే సిఎం చేతుల మీదుగా ఎన్నో అభివృద్ధి కా ర్ య్ (క్ వ్ ా ల న్ ు ప్రారంభించుకోవడం జరిగిందని, బీసి వర్గానికి చెందిన వ్యక్తికి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ పదవి ఇచ్చారని, మున్సిపాలిటీ చైర్మన్‌గా జనరల్ స్థానంలో ఎస్సీ వర్గానికి చెందిన మహిళకు ఇవ్వడం జరిగిందని, యాదవ బిడ్డ వట్టె జానయ్య యాదవ్‌కు డిసిఎంఎస్ చైర్మన్ పదవి మంత్రి సహకారంతో ఇచ్చారని పేర్కొన్నారు. మంత్రిని



ఓడించేందుకు కుట్రలో భాగంగా బిజేపి, కాంగ్రెస్ పార్టీలో వట్టె జానయ్యయాదవ్ ఇరుక్కున్నాడని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీల ఉంటు పార్టీని దెబ్బ కొట్టాలని చూస్తే ఊరుకునేదిలేదని, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 స్థానాలను గెలుస్తామని అన్నారు. యాదవుల మంతాకలిసికట్టుగా ముందుకు పోదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దావుల వీర ప్రసాద్, మన్నే లక్ష్మీ, నరసయ్య, కోడి సైదులు, జటంగి వెంకటేశ్వర్లు, చౌడయ్య, సైదులు, సతీష్, కృష్ణ, పలు మండలాల యాదవ ప్రజా ప్రతినిధులు త దితరులు పాల్గోన్నారు.

# జన్నారెడ్డి భూములను కొనుగోలు చేసిన రైతులకు పాసు పుస్తకాలు అందజేయాలి

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 01 మనం న్యూస్:** జన్నారెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి భూస్వాముల భూములను కొనుగోలు చేసిన రైతులకు పట్టా, పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్‌చేస్తు ఈనెల 6న నూతనకల్ తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మురుగుండ్ల లక్ష్మయ్య సిపిఎం పార్టీ నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..... సీలింగ్ యాక్ట్‌కు పూర్వం జన్నారెడ్డి భూస్వాముల పట్టా భూములు తాతలు, తండ్రుల నాడు కొనుగోలు చేసి నేటి వరకు కబ్జాలో ఉండి సేధ్యం చేసుకుంటున్న రైతులకు ఇప్పటి వరకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వలేదని, కొనుగోలు చేసుకున్న రైతులు అత్యధిక మంది ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదవారే ఉన్నారని అన్నారు. అన్నదాతలంతా కలిసి కోర్టుకు వెళ్లడంమూలంగా అర్హులను గుర్తించి పట్ట పాసు పుస్తకాలు ఇవ్వాలని న్యాయ స్థానం చెప్పినప్పటికి రెవెన్యూ అధికారులు పట్టా పాసుపుస్తకాలు రైతులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇంతకాలం పట్టా పాసుపుస్తకాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని అనారు. తక్షణమే న్యాయంగా కొనుగోలు చేసిన రైతుందరికి వెంటనే పాసు పుస్తకాలు ఇవ్వాలని



డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు, నాయకులు తొట్ల ప్రభాకర్, కోటగోపి, సత్యం, రాంబాబు, వెంకన్న, నర్సయ్య, ప్రవీణ్, తదితరులు పాల్గోన్నారు.

## క్రీడలతోనే మానసిక ఆనందం



**తుంగతుర్తి సెప్టెంబర్ 01 మనం న్యూస్:** పాఠశాల స్థాయినుండే విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాలుర గురుకుల పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండురోజులపాటు నిర్వహించబోయే ఈ పోటీల్లో అన్ని రకాల ఆటలు జరుగుతాయని, ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య, ప్రిన్సిపాల్ కొండగడుల యాకయ్య, సుభాషిణి, కళమ్మ, శ్రీనివాస్, జ్యోతి రవీందర్ తదితరులు పాల్గోన్నారు.

# యూత్ అధ్యక్షుడి ఎన్నిక

**తిరుమలగిరి సెప్టెంబర్ 01 మనం న్యూస్:** మండల పరిధిలోని తాటిపాములలో కాంగ్రెస్‌పార్టీ శాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడుగా కొండవేన అంజలి గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెపురి జమ్మీలాల్, నాయకులు కందుకూరి అంబేద్కర్,పేరాల వీరేష్, సృజన్‌కూమార్, కుర్ర శ్రీనివాస్‌యాదవ్, రవి, దయాకర్, వంశీ, రమేష్, కృష్ణయ్య, సైదులు, తదితరులు పాల్గోన్నారు.



# ఎన్ఎస్‌యుఐ మండల కోఆర్డీనేటర్‌గా బోడ వెంకటేశ్

**తిరుమలగిరి సెప్టెంబర్ 01 మనం న్యూస్:** మండల కోఆర్డీనేటర్‌గా పట్టణానికి చెందిన బోడ వెంకటేశ్ ను ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వెంకటేశ్ మాట్లాడుతూ..... విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని, తన ఎన్నికకు సహకరించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# హత్య కేసులో ఐదుగురికి జీవితఖైదు



**సూర్యాపేట సెప్టెంబర్ 01 మనం ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా మునగాల మండలం నర్సింహుల గుడెం గ్రామ సర్పంచ్ జూలకంటి పులిందర్‌రెడ్డి హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదును విధిస్తు జిల్లా కోర్టు శుక్రవారం తుది తీర్పును వెల్లడించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ వివరాలను తెలిపారు. 2014 జనవరి 30న కోదాడ జాతీయ రహదారిపై 6 నిందితులు దారుణంగా సర్పంచ్‌ను హత్య చేశారు. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు పిర్యాధుమేరకు అప్పటి ధర్యాప్తు అధికారి నేరం సంఖ్య 28/2014యు/ఎస్ 147, 148, 120(బి), 153(ఎ) 302, 307, 201, ఆర్/డబ్ల్యూ 149 ఐపిసి 7(1), క్రిమినల్ లా అమాండమెన్ట్ యాక్ట్ 1923 ప్రకారం నిందితులను గుర్తించి, తొమ్మిది మందిని రిమాండ్‌కు పంపడం జరిగిందని, ఇందులో భాగంగా 31 మంది సాక్షులను, బాధితులను, నిందితులను విచారించిన జిల్లా కోర్టు ఆరుగురు నేరస్తులే హత్య చేసినట్లు గుర్తించి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తు సూర్యాపేట జిల్లా ప్రిన్సిపల్స్ సెషన్స్ న్యాయమూర్తి జి రాజగోపాల్ శుక్రవారం తీర్పును ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అయితే ఆరుగురు నిందితులలో విచారణ సమయంలో జలీల్ మృతి చెందాడని, మిగిలిన ఐదుగురికి శిక్ష ఖారారు చేసినట్లుతెలిపారు. శిక్ష ఖరారు అనంతరం నిందితులను జైలుకు పంపడం జరుగుతుందన్నారు. జీవిత ఖైదు నిందితులు షేక్ షబ్బీర్, కొప్పుల లక్ష్మీ నారాయణ, షేక్ ఇబ్రహీం, మాతంగి శ్రీను, దూళిపాల నరేందర్. అనంతరం బాధితుల పక్షాన కేసును వాధించిన పిపి శ్రీవాణిని కోదాడ డీఎస్పీ ప్రకాశ్ సన్మానించారు. అప్పటి పిపి వెంకటేశ్వర్లు కేసు పర్యవేక్షణ చేసిన డీఎస్పీ, ఇన్స్‌పెక్టర్, కోర్టు డ్యూటీ వెంకటరమణ, లైజన్ ఆఫీసర్ సురేంద్ర బాబులను ఎస్పీ అభినందించారు.

# దుర్వాసనతో ప్రజలు అవస్థలు



**నడిగుడెం సెప్టెంబర్ 01 మనం న్యూస్:** మండల కేంద్రంలోని బ్రహ్మం గారి దేవాలయం కోట మధ్యలో ఉన్న రహదారి నుండి వచ్చే మురుగు నీరు నెలలు తరబడి నిలువ ఉండటంతో అటుగావెళుతున్న రైతులు, అటు వెళ్లే పాఠశాల విద్యార్థులకు దుర్వాసన వెదజల్లి దోమలు క్రీములు, కీటకాలు వస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మురుగుకాలువను మరమత్తు చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని కోరుతున్నారు.

# ధనియాకుల లక్ష్మమ్మకు కన్నీటి వీడ్కోలు



**పెన్‌పహాడ్ సెప్టెంబర్ 01 మనం న్యూస్:** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ధనియాకుల గురువయ్య సతీమణి, సిపిఎం నాయకురాలు ధనియాకుల లక్ష్మమ్మ గురువారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆమె మృతదేహాన్ని శుక్రవారం పలువురు ఆ పార్టీ నాయకులు నివాళులు ఆర్పించి పూలమాలలు వేశారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గోన్నారు. ఈ ర్యాలీలో మాజీ మిర్యాలగుడ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నాయకులు మల్లు లక్ష్మీ, మల్లు నాగార్జున, వెంకటేశ్వర్లు, జడ్పీటిసి అనిత, యుగేంధర్, భుజంగరావు, సురేష్‌రావు, జుట్టుకొండ సత్యనారాయణ, జానకీరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున, కోటమ్మ, సత్యనారాయణ, పరందాములు పాల్గోన్నారు.

# లోకల్ ప్లేస్మెంట్స్ ఫర్ లోకల్ యూత్ అన్న నినాదంతో టాస్క్ నిర్వహించిన మెగా జాబ్ మేళా

**నల్లగొండ ఐటీ హబ్ కు అనూహ్యస్పందన**
**–12వేలకు మందికి పైగా యువత లోకల్ యూత్ అన్న నినాదంతో పట్టణంలోని కొరకు హాజరు**
**అంచనాలకు మించి హాజరైన యువత**
**14 కంపెనీల చెందిన ప్రతినిధులు హాజరు**
**– జాబ్ మేళాను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**




**నల్గొండ –సెప్టెంబర్ 1 (మనం న్యూస్ ):** ఐటీ కంపెనీలో ఉద్యోగాల కోసం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది అని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. లోకల్ ప్లేస్మెంట్స్ ఫర్ లోకల్ యూత్ అనే నినాదంతో పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ లో నిర్వహించిన జాబ్ మేళాను ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. 20 ఏండ్లు నలగొండ యువతను మాటల్లో మభ్యపెట్టి మోసం చేసిన గత పాలకుల నిర్లక్ష్యపు నీడలో నల్లగొండ సర్వ దరిద్రాలను అనుభవి ంచిందని అన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ భూపాల్ ను గెలిపిస్తే నల్లగొండ దత్తత తీసుకొని అభివృద్ధి చేసి చూపిసా ్తనన్నారు. దానికను గుణంగానే ఈనాడు నల్లగొండ కు 1300 కోట్ల రూపాయల ఖర్చుతో అనేక అభివృద్ధి కా ర్య క్ర మాలు నల్గొండను సర్వాంగ సుందరంగా మార్చు తు న్నా రు ని అన్నారు. ముఖ్యంగా యువత విద్యార్థుల కోసం రికార్డుగా .90 కోట్ల రూపాయల వ్యయంతో నల్లగొండలో టవర్ నిర్మాణం పూర్తి చేసుకుందని అన్నారు. అందుకు సంబంధించిన ఉద్యోగాల కొరకు ఈరోజు టాస్క్ ద్వారా మెగా జాబ్ మేళా నిర్వహించామనిఅన్నారు. ఇప్పుడు 14 కంపెనీలు ఒప్పందం చేసుకొని కార్యక్రమాలను ప్రారంభిస్తాయని అన్నారు. సెప్టెంబర్ రెండు లేదా మూడు వారంలో ఐటి మంత్రి కేటీఆర్ టవర్ ను ప్రారంభిస్తారని అన్నారు. అప్పుడు మరికొన్ని పెద్ద కంపెనీ లు వచ్చే అవకాశం ఉన్నాయని తెలియజేశారు. నల్లగొండ యువత ఇంత పెద్ద ఎత్తున ఈ జాబ్ మేళాకు హాజరు కావడం తమకు సంతోషం కలిగించిందని అన్నారు. విడతల వారిగా ఆయా సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని తెలియజేశారు. ఈ జాబ్ ఎలా కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్,కనగల్ ఎంపీపీ కరీం పాషా,రాష్ట్ర ఐటీ హబ్ డిప్యూటీ సి ఆర్ వో శ్రీనివాస్, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హ, టాస్క్ డైరెక్టర్ ప్లేస్ మెంట్స్ ప్రదీప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి రమణాచారి 14 కంపెనీల ప్రతినిధులు, బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాపతినిధులు హాజరయ్యారు.

# హరితహార కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**– అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి**

**భువనగిరి, సెప్టెంబర్ 1 (మనం న్యూస్):** సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పథకాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఉపాధి హామీ పథకం, తెలంగాణకు హరితహారం, నూతన పంచాయితీ భవనాల నిర్మాణం మరియు ఆసరా పెన్షన్ ల పై అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు వీరారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణకు హరితహారం లో భాగంగా జిల్లాకు నిర్దేశించబడిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పరిధిలోని ఇతర శాఖల సమన్వయంతో ఈత మొక్కలు, నీటిపారుదల శాఖ భూములు, ప్రభుత్వ భూములు మరియు ముఖ్యంగా అన్ని పంచాయతీరాజ్ మరియు రోడ్లు భవనాల శాఖ రోడ్ల వెంబడి మొక్కలు నాటాలని, గ్రామంలోని అన్ని కాలనీలలో మొక్కలు నాటాలని, జిల్లాలో గ్రీన్ కవరేజ్ పెరిగే విధంగా తగు చర్యలు చేపట్టాలని, హరితహారంలో నాటిన మొక్కలన్నింటికీ వాచర్లను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీరు పోసి పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మొక్కలు అన్నీ బ్రతికే విధంగా చూడాలని, ఏ గ్రామంలో అయితే ట్యాంకర్ చెల్లింపులు ఎక్కువగా ఉన్నాయో అట్టి గ్రామము మరియు మండలం హరితహారం లో బాగా పని చేసినట్టుగా గుర్తిస్తాము అని అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు వీరారెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని వైకుంఠధామాలు మరియు చెత్త వేరు చేయు కేంద్రాలలో బయో ఫెన్సింగ్ మొక్కల ద్వారా జీవకంచెలను ఏర్పాటు చేయాలని, జిల్లాలో 2115 ఎకరాలలో పండ్లతోటలు పెంచుటకు లక్ష్యం నిర్దేశించబడిందని ఇందులో ఇప్పటివరకు 1152 ఎకరాలలో రైతులను గుర్తించారు మిగతా 962 ఎకరాలలో ఒక వారంలోగా గుర్తించాలని ఎంపీడీవోలను మరియు ఏపీఓ లను ఆదేశించారు. జిల్లాలోని అన్ని వైకుంఠధామాలకు త్రాగునీరు మరియు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయుటకు మండల పంచాయతీ అధికారి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, జిల్లాలో నూతనంగా మంజూరైన



గ్రామపంచాయతీలకు రెవెన్యూ శాఖతో కలిసి స్థలాలను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని, ఇప్పటివరకు ఉపాధి హామీ పథకం ద్వారా 105 మరియు ఎస్ టి ఎస్ డి ఎఫ్ ద్వారా 24 ఆర్ జి పి ఎస్ ఎ ద్వారా 5 మరియు భవనాలకు నిధులు కేటాయించబడ్డాయని, అన్ని గ్రామ పంచాయతీలలో పన్నుల వసూలు లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకంలో సగటున ప్రతి గ్రామంలో 20 మంది కూలీలకు పనులు కల్పిస్తూ హరితహారం లో మొక్కలు నాటాలని, కనీస వేతనం పెరిగే విధంగా క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సహాయకులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పనిచేసిన కూలీలందరికీ పేస్లిప్పులు అందించాలని, ఎన్ఎంఎంఎస్ ద్వారా 100శాతం హాజరు ఉండే విధంగా చూడాలని, ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు ఆధార్ ఆధారిత వేతన చెల్లింపులు చేయుటకు గాను అందరూ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయాలని, జిల్లాలో మండలానికి ఐదు చొప్పున 85 బృహత్ పల్లె ప్రకృతి వనాలకు గాను ఇప్పటివరకు 52 పూర్తయినవి మిగతా 33 వారంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ నాగిరెడ్డి, డిపిఓ సునంద, ఈ ఈ పి ఆర్, ఈ ఈ, ఈ ఈ మిషన్ భగీరథ, డి హెచ్ఎస్ఓ ఎక్సైజ్ సూపరింటెంట్, ఏడి టిఎస్ఎస్ పి డి సి ఎల్, డి ఎల్ పి ఓ, ఏపీ డి, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు ఏపీవోలు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు

**– ప్రజలకు మెరుగైన వైద్యసేవలు**
**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 1, మనంన్యూస్ః** హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిచేందుకే కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ..... హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 100పడకల ఆసుపత్రి ద్వారా వైద్యసేవలు అందిస్తున్న అర్బన్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే లక్ష్యంతో పీహెచ్‌సీ మంజూరు చేయించి పూర్తిస్థాయి వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలందిస్తారన్నారు. పీహెచ్‌సీ మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరు
**– నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సాగునీటిని విడుదల చేయాలి**
**– నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హుజూర్‌నగర్, సెప్టెంబర్1, మనంన్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపును ఎవరు అపలేరని ఎన్నికల సర్వేలు అన్ని కాంగ్రెస్ వైపే ఉన్నాయని 70స్థానాలకు పైగా గెలిచి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ భవన్‌లో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాల ముఖ్యనాయకులు, బూత్‌లెవల్ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... అన్ని మండలాలు, గ్రామాలలో ఓటర్ల జాబితా మార్పులు చేర్పులు 2తేదివరకు పూర్తిచేయాలని, ప్రతి 100మంది ఓటర్ల నుండి ఒక ఓటర్‌ను సమన్వయకర్తగా ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. ఓటర్ మ్యాపింగ్ వారంలో పూర్తిచేసి అన్ని బూత్‌లలో బూతల వారిగా వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి మయంగా మారిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, దళిత ముఖ్యమంత్రి, దళితులకు, గిరిజనులకు 3ఎకరాల భూపంపిణి, ముస్లీం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు, నిరుద్యోగ భృతి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పంపిణీ వంటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70స్థానాలకు పైగా గెలిచి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని అన్ని సర్వేలు చెపుతున్నాయన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. నాగార్జున సాగర్ ఎడవ కాల్వకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ అన్ని మండలాలలో ధర్నాలు చేపట్టాలన్నారు. ముఖ్యనాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుకై సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షులు ఎండీ. నిజాముద్దిన్, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, భూక్య మంజూనాయక్, కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, బాచిమంచి గిరిబాబు, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, గల్లా వెంకటేశ్వర్లు, సుంకరి శివరాం, కుక్కడపు మహేష్, కోలపూడి యోహాన్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాని ఆర్దిక సాయం అందజేత

నడిగూడెం, నవంబర్01 (మనం న్యూస్)ః మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కలకొండ గోపాలస్వామి ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామం మాజీ సర్పంచ్ రామిని విజయవర్దన్‌రెడ్డి శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించి ఆర్దిక సాయం రూ. 2000 అందజేశారు. ఈకార్యక్రమంలో బెల్లకొండ వెంకటేశ్వర్లు, వీఎల్ఎన్‌గౌడ్, కలకొండ గురువయ్య, బద్రి, కనకం రవి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు పేదలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇంటి స్థలాన్ని వారికే కేటాయించాలి

**నడిగూడెం, నవంబర్01 (మనం న్యూస్)ః** మండలంలోని అన్ని గ్రామాలలో దళితులు, పేదలకు గత ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలను కేసీఆర్ ప్రభుత్వం తిరిగి వారికే కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సైదు, హుస్సేన్, హనీఫ్, వెంకటాచారి, కాసిసాబ్, మధర్‌సాబ్, శ్రీకాంతాచారి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఓజో ఫౌండేషన్ ఆద్వర్యంలో నిరుపేద కుటంబానికి ఆర్థికసాయం



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 1, మనంన్యూస్ః** పట్టణంలోని 15వ వార్డు తిలక్‌నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన అంద్రపాల్ ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా ఆ కుటుంబానికి ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శుక్రవారం ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా ఓజో ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వచ్చే ఎన్నికలలో పిల్లుట్ల రఘు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటారని ప్రతిఒక్కరూ రఘు అన్నకు అండగా ఉండి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దగ్గుపాటి బాబురావు, ఆవులపాటి శ్రీను, సాయివిరాట్, తిరపతి, శివారెడ్డి, సైదులు, జోష్, వినయ్, సునీల్, అంజి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక జీవితంతో మానసిక ప్రశాంతత

**కోదాడ, సెప్టెంబర్ 01మనం న్యూస్:** ఆధ్యాత్మిక జీవితంతో మానసిక ప్రశాంతత ఆత్మ విశ్వాసం చేకూరుతుందని నియోజకవర్గ ఎలక్ట్రాని మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. శుక్రవారం కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి శ్రీలక్ష్మీదేవి దేవాలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పడిశాల రఘు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. వర్షాలు కురిసి పాడిపంటలు కలగాలని శ్రీ లక్ష్మీదేవిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్, కార్యదర్శులు నూకపంగు గోపాలకృష్ణ, శివదాస్ శ్రీహరి, చెరుకుపల్లి శ్రీకాంత్, షేక్



నజీర్, మతంగి సైదులు, రహీం, హరీశ్, సైదులు, అంజి, భాస్కర్, రామారావు, మల్లయ్య, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అర్హులైన పేదలందరికీ ఇవ్వాలి

**– వేముల బిక్షం**



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబరు 1 (మనం న్యూస్):** ప్రభుత్వం కృషి ప్రవేశపెట్టిన, దళిత బందు, చేతి వృత్తిదారులకు లక్ష రూపాయలు, బీసీ బందు, గృహలక్ష్మి పథకాలను షరతులు లేకుండా అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ మండల కమిటీ అధ్వర్యంలో, ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను కలసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందడం లేదని, రాజకీయ నాయకుల జ్యోక్యంతో, పైరవీ కార్లకు, అన్నివిధాల ఆర్థికంగా ఉన్న, వారి అనుచరులే, అవి కాజేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను నీరుకారుస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకోసం ప్రవేశపెట్టామని చెపుతున్న ప్రభుత్వం, పేదలకు అందించటంలో, విఫలమైందని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో, రాజకీయ జోక్యం నివారించి, రాజకీయాలకు అతీతంగా, సంబధిత అధికారులతో, గ్రామాలలోని పేదలను గుర్తించి, గ్రామ ప్రజల సమక్షంలో, గ్రామ సభలలో ఎంపికచేసి, ఏలాంటి షరతులు లేకుండా వారికి ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందించాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలు గ్రామాలలో అనేక మంది, ప్రభుత్వం ప్రకటించిన, గృహ లక్ష్మి పథకం కోసం ఎదిరిచూస్తున్నారని, వారికి ఏలాంటి షరతులు లేకుండా అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, ఎం బీరయ్య, ఎం మల్లయ్య, గవ్వల ఐలయ్య, కందారపు సోమయ్య, జి సైదులు, రాగిరి లింగయ్య, రంగ శీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రుణాలను రెన్యువల్ చేసుకోవాలి

## రైతు రుణాలు రెగ్యులర్ మరియు రైతు ఆగ్రో సేవా కేంద్రం నందు అందుబాటులో విత్తనాలు



**దామరచర్ల సెప్టెంబర్ 1 (మనం న్యూస్ ):** మండలంలో రూ. లక్ష లోపు రుణమాఫీ పొందిన రైతులంతా వెంటనే బ్యాంక్ ఖాతాలను పరిశీలించి, లోన్ రుణాలు రెన్యువల్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. మండల పరిధిలోని %ాదీ× ణావీజు=జు.ంజు=ాా ాా+ఎదీ ణావీజు=జు.ంజు=ాా% బ్రాంచ్ లలో రైతుల రుణమాఫీ వివరాలను బ్యాంక్ మేనేజర్లతో కలిసి ఆయన పరిశీలించారు. ఆయన వెంట సురేష్నాయక్, ఏఈఓ లు పార్వతి, ప్రియాంక మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు. మరియు అందుబాటులో పెసర, మినుములు, కందులు, వేరుశెనగ విత్తనాలు లభించును, విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్ మరియు ఫోన్ నెంబర్ తీసుకొని రాగలరు అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు

# అంగన్ వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

## – చండూరు సిఐటియు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్



**చండూరు -సెప్టెంబర్ 1 (మనం న్యూస్ ) :** అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని చండూరు సిఐటియు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్అన్నారు. శుక్రవారంచండూరు తహసిల్దార్ కు తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్వాడి ఉద్యోగుల సమస్యలనురాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనివారు అన్నారు. పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం తదితర రాష్ట్రాలలో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అంగన్వాడి కార్మికులకు ఎలాంటి సౌకర్యం కల్పించడం లేదనివారు ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2017 నుండిటి ఏ,డి ఎ, ఇంక్రిమెంట్, ఇన్చార్జి అలవెన్స్ బకాయిలుమొత్తం చెల్లించాలని, దీనికి సరిపడా బడ్జెట్ ను వెంటనే రిలీజ్ చేయాలనివారు అన్నారు. ఎండాకాలంలోప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని, జీవో నెంబర్14. 19. 8ల ను వెంటనే సంభరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద బీమా సౌకర్యంఐదు లక్షల రూపాయలు చెల్లించాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలనుకల్పించాలనివారు అన్నారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని ఎడల సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళుతున్నామని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు కేధారి, నాగమణి, ఆర్. సునీత, జగదీశ్వరి, మంగమ్మ, జ్యోతి, పద్మ, వి సునీత, నిర్మల, శోభ, సత్తమ్మ, బి టి. రమణ, తారక, పార్వతమ్మ, అనంతలక్ష్మి, ఉష, భాగ్యలక్ష్మి, సువాసిని, నాగలక్ష్మి, కలమ్మ,, టి ధనలక్ష్మి, లక్ష్మమ్మ, బి రమణమ్మ, సుజనా ,వెంకటమ్మ, శివ లీల ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఎన్నికల ప్రచారానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న నాయకులు కార్యకర్తలు



**కోదాడ, సెప్టెంబర్ 01మనం న్యూస్:** కోదాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం హెూరెత్తనున్నది. శుక్రవారం కోదాడ పట్టణంలో వంకాయలపాటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో 100 ఆటోలతో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ చేపట్టిన ప్రచారాన్ని బిఆర్ఎస్ నాయకులు పలువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా వంకాయలపాటి మురళీకృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన రావూరి రాజేందర్, వెన్ను సురేష్, ఎన్ఆర్ఐ గుడిపాటి సంతోష్ లు ఎమ్మెల్యే మీద అభిమానం తో ఆయన గెలుపు కోసం ఈ ఆటో ప్రచారం చేపట్టారన్నారు. కోదాడ లో ఎమ్మెల్యే బొల్లం భారీ మెజార్టీ తో విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల పల్లి భాస్కర్, ముత్తవరపు రమేష్, గంగూరి సంతోష్, సంపేట ఉపేందర్, కుమదన చందర్ రావు, సాదినేని అప్పారావు, దోడ్డ సురేష్, రషీద్, వలదాసు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ చేస్తమన్న హామీ విస్మరించింద్రా..!

**– కాంట్రాక్టు ఉద్యోగులే ఉండరన్న సీఎం ఇప్పుడు ఏం సమాధానమిస్తరూ..!**

**– మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ..!**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 01 (మనం న్యూస్) :** గ్రామీణ, పట్టణ ప్రజలకు క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్న కాంట్రాక్ట్ సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయటం సరైన విధానం కాదని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక ఆర్డీవో ఆఫీస్ ఎదుట దీక్షలను చేస్తున్న కాంట్రాక్ట్ సెకండ్ ఏఎన్ఎం ల దీక్షలకు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కాంట్రాక్ట్ సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేస్తామని సీఎం కేసీఆర్ తాను ఇచ్చిన హామీని విస్మరించింద్రా అని ప్రశ్నించారు. కరోనా నియంత్రణలో సైతం ఫ్యామిలీలకు దూరంగా ఉండి ప్రజలకు సేవలు అందించిన సెకండ్ ఏఎన్ఎం లకు అన్యాయం చేయవద్దని కోరారు. ఉద్యోగ నోటిఫికేషన్ రద్దు పర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి గుంజ చంద్రకళ శ్రీనివాస్, వెంకన్న మాజీ ఎంపీటీసీ నాగు నాయక్, అబ్దుల్లా, శరత్ తదితరులున్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 1 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కోరటికల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిప్పలపల్లి యాదగిరిలు కళ్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన జోగు శంకరయ్య మరియు కట్టెకోల ఇస్తారి కూతురుల కు మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిరబోయిన స్వామి యాదవ్, బీఆరెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, మండల బీఆరెస్ ఉపాధ్యక్షులు దారం ఆంజనేయులు, సెక్రెటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఖమ్మం పాటి స్వామి గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరాస్వామి, పెద్దిరెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో 100 పడకల వైద్యశాల నిర్మాణానికి 26 కోట్లు మంజూరు

## – సీఎం కేసీఆర్ కి,ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు లకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,సెప్టెంబర్ 01మనం న్యూస్:** ఇప్పటికే కోదాడ 30 పడకల ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా అప్గ్రేడ్ చేసిన ప్రభుత్వం,కోదాడ పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్ ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాల స్థాయిని పెంచాలని గత కొంతకాలంగా కోదాడ పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అనేక మంది ఎమ్మెల్యేలు కోదాడకు ఉన్నప్పటికీ కోదాడ ప్రజల డిమాండ్ ను పట్టించుకోలేదు కాగా కోదాడ ప్రజల డిమాండ్ ను ఛాలెంజ్ గా తీసుకున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో కోదాడ పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా స్పందించిన సీఎం,ఆరోగ్య శాఖ మంత్రి కోదాడ పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్ ను మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కు కోదాడ పట్టణ ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. కోదాడ పట్టణ ప్రజల చిరకాల వాంఛను టిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. అభివృద్ధి మాంత్రికుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు కాగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కృషిపట్ల కోదాడ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కు నీరాజనాలు పలికారు.



# మంత్రి జగదీష్ రెడ్డికి బీసీల దమ్ము చూపిస్తం..!

## – బహుజన నేతపై అక్రమ కేసులను ఎత్తేయాలి..! – మంత్రి బంధువులు ప్రభుత్వ భూముల పై కన్నేసి ఖాజేసింద్రు..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 01 (మనం న్యూస్) :** ఇంకా ఎంతకాలం సెకండ్ క్యాడర్ లీడర్లుగా కొనసాగాలి. మాకు అసెంబ్లీ టికెట్ ఇస్తే గెలుస్తామని చెప్పిన డీసిఎమ్ఎస్ చైర్మన్ వట్టే జానయ్య పై భూకబ్జా కేసులను నమోదు చేయించి వారి ఫ్యామిలినీ సైతం వేధింపులకు గురి చేస్తున్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డికి బీసీల దమ్ము చూపిస్తామని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం స్థానికంగా బీసీ సంఘం నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలు ఉంటే బీఆర్ ఎస్ పార్టీ కేవలం బీసీలకు 22 సీట్లనే కేటాయించి అణిచి వేసే ప్రయత్నం చేస్తోందన్నారు. మరో వైపు ఉమ్మడి జిల్లాకు చెందిన బహుజన నేత జానయ్యను అక్రమ కేసులతో ఇబ్బందులు పెడుతుండ్రన్నారు. ఇదే మంత్రి బంధువులు మిర్యాలగూడ పట్టణంలోని అద్దంకిబినార్కట్ పల్లి ప్రధాన రహదారికి పక్కనే ఉన్న విలువైన ప్రభుత్వ భూమిపై కన్నేసి ఖాజేసింద్రు. దీనిపై మంత్రి ఎందుకు స్పందించడం లేదని మండి పడ్డారు. బహుజన నేతలపై తప్పుడు కేసులు పెట్టే మంత్రికి వారి బంధువుల అక్రమ భూకబ్జాలు తెలుస్త లేవా అని ప్రశ్నించారు. బీసీల పట్ల అణిచి వేతను మానుకోకపోతే త్వరలో 50 వేల మందితో సూర్యాపేటలో బీసీల మీటింగ్ నిర్వహించి బీసీల సత్తాచాటుతామన్నారు. ఈ సమావేశంలో పోలగాని వెంకటేష్ గౌడ్, ఆర్లపూడి శీను, మురళి యాదవ్, రాయించు నరసింహ, గంగాధర్, నరేష్ ఉన్నారు.



# సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 1 మనం న్యూస్:** శ్రీ వేమూరి అభిరామేశ్వరరావు ఆదర్శ ఉన్నత పాఠశాల పైలాన్ కాలనీ నాగార్జునసాగర్ నందు సత్యసాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం వంట వారికి చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినారు. వీరితో పాటు విద్యార్థులకు సుమారు 200 మందికి పల్లి పట్టీలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు శేషు రవీంద్ర కుమార్ కృష్ణవేణి లక్ష్మి జంగయ్య అస్మత్ పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం 11 నుంచి సమ్మె

## - కార్యాలయం లో సమ్మె నోటీసు



**చింతపల్లి, సెప్టెంబర్ 1( మనం న్యూస్):** అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కరించాలని సెప్టెంబర్ నెల 11 నుంచి జరిగే రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యురాలు పున్నా సరిత పిలుపునిచ్చారు. శుక్రవారం చింతపల్లి సిడిపివో కార్యలయం లో సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక అంగన్వాడీ టీచర్ల సమస్యలు మరింత పెరిగిపోయాయని ఆరోపించారు. ఆన్లైన్ యాప్ లతో అంగన్వాడీలు మానసిక ఒత్తిడి గురవుతూ అనారోగ్యాల ఫాలు అవుతున్నారని తక్షణమే పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే అంగన్వాడీలకు వచ్చే జీతాలు ఏమాత్రం సరిపోవటం లేదని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా టీఏ ,డీఏలు ఇవ్వటం లేదని ఆరోపించారు. ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు వెంటనే టీచర్లతో భర్తీ చేయాలని, ఈవెంట్ల డబ్బులు పెంచాలని కోరారు. ఐసీడీఎస్ తో సంబంధంలేని బిఎల్ఓ డ్యూటీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడి సెంటర్ నుండి %ూఎజ% కి బొజనం తెచ్చే విధానం రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం తీసుకొచ్చే అన్ని పథకాలు అంగన్వాడిల ద్వారా నే అమలు చేపిస్తూ మానసిక ఒత్తిడి కి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడిలను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని లేనియెడల సెప్టెంబర్ నెల 11వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవదిక సమ్మె చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు అంజలి,రమణ,వీణ,వెంకటమ్మ ,పద్మ,ప్రమీల,వసీమ,పాల్గొన్నారు.

# నీటి సంపులో పడి చిన్నారి మృతి



**మాడుగులపలి ్లసెప్టెంబర్ 1 (మనం న్యూస్ ):**

ఓ చిన్నారి ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడి చనిపోయినది . ఈ సంఘటన మాడుగుల పల్లి మండలం చిరుమర్తి గ్రామంలో చోటు చేసుకుంది. ఒకటిన్నర సంవత్సరాల బాలిక మానస తండ్రి కృష్ణ, తల్లి నాగలక్ష్మి గ్రామస్తులు తెలిపిన వివరాలు తల్లిదండ్రుల నిర్లక్ష్యం వలనే చిన్నారి మృతి చెందినట్లు తెలిపారు.

# ఓటు నమోదు చేసుకోవాలి..!

## – ఆర్డీవో చెన్నయ్య

**మిర్యాలగూడ సెప్టెంబర్ 01 (మనం న్యూస్)**

: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 2, 3వ తేదీల్లో ప్రత్యేక ఓటు నమోదు ప్రక్రియను చేపట్టనున్నారని శుక్రవారం ఆర్డీవో బి. చెన్నయ్య తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఓటు నమోదు, వినియోగంపై యువత దృష్టి సారించాలని కోరారు. ఓటు నమోదుకు అవసరమైన ధృవ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు



# క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయి... ఎంపీపీ పుట్టల సునీత

**వేములపల్లి సెప్టెంబర్ 1( మనం న్యూస్):** క్రీడలు శారీరక మానసిక వికాసానికి దోహదం చేస్తాయని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలను జడ్పిటిసి ఇరుగు మంగమ్మ, ఎంఈఓ బాలాజీ నాయక్ తో కలిసి కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కరోనా తర్వాత విద్యార్థులు క్రీడలకు దూరమై సెల్ ఫోన్లు, టీవీలకు దగ్గర చెడు అలవాట్లకు గురవుతున్నారని క్రీడల పట్ల ఆసక్తిని పెంచి శారీరక మానసిక వికాసాన్ని పెంచుటకు ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాత స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షురాలు పాదూరి గోవర్ధని, మండల స్థాయి క్రీడల కన్వీనర్ స్థానిక ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, మండల నోడల్ అధికారి ఎం మంగళ, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి , సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గెలవాలని మోకాళ్ళతో మెట్ల ఎక్కుతున్న బి ఆర్ ఎస్ కార్యకర్త శీను

**మోత్కూర్, సెప్టెంబర్ 1( మనం న్యూస్):** : రాబోయే ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ముచ్చటగా మూడోసారి గెలుపొందాలని కోరుతూ మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని బుజిలాపురంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మోకాళ్ళతో మెట్లు ఎక్కుతున్న బిఆర్ఎస్ కార్యకర్త బందెల శీను ,పాల్గొన్నారు.

